తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట జోగులాంబ గద్వాల వనపర్తి | నారాయణపేట నాగర్ కర్నూల్

మంగళవారం 6 మే 2025 | పేజీలు : 10



Follow :

### భూ భారతితో

## భూ సమస్యలకు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, మే 5 (జనం సాక్షి)**

భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. సోమ వారం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా 28 జిల్లాల్లో భూ సమస్యల



పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి ఇటిక్యాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్, ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు మిగతా 2లో..

### అకాల వర్షాలకు

## నంగునూరులో తీవ్ర నష్టం

**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**



**నంగునూరు, మే 5(జనం సాక్షి)**

అకాల వర్షాలకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తీవ్రంగా నష్టపోయిందని, అధికార యంత్రాంగం తక్షణ సహాయ చర్యలు చేపట్టి రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు.నంగునూరు మండలం దర్గపల్లిలో అకాల వర్షానికి నష్టపోయిన మామిడి తోటలను సోమవారం హరీశ్ రావు. పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు హరీశ్ రావుతో మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయానికి గాలి వాన వల్ల తీవ్ర నష్టం జరిగిందని, మామిడి తోట పూర్తిగా దెబ్బ తిన్నదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. మామిడికాయలు పూర్తిగా రాలి దిక్కుతోచని స్థితిలో విలపిస్తున్న రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో 1,800 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగిందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ శాఖల, అధికారులు సమన్వయంతో పనిచేసే వివరాలను సేకరించాలని కోరారు. నష్ట వివరాలను కచ్చితంగా అంచనా వేయడంతో పాటు ప్రతి రైతును ఆదుకునేందుకు తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే పంట నష్టపోయి తీవ్ర ఆందోళనలో ఉన్నారని వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నెలలో వరుసగా ఐదుసార్లు అకాల వర్షాలు కురిశాయని చెప్పారు. మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన గాలితో వర్షం కురిసిందని దీంతో వరి, పండ్ల తోటలు సహా అన్ని రకాల పంటలకు నష్టం జరిగిందన్నారు. వెంటనే ముఖ్యమంత్రి స్పందించి రైతులను ఆదుకోవాలనితడిసిన ధాన్యాన్ని కూడా పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు.

## పటాన్చెరులో ప్లై ఓవర్ నిర్మించండి

**– కేంద్ర మంత్రి గడ్కరీకి ఎమ్మెల్యే జిఎంఆర్ వినతి**

**పటాన్చెరు మే5(జనంసాక్షి)**

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా ప్లై ఓవర్ నిర్మించాలని కోరుతూ కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వినతిపత్రం అందించారు. బిహెచ్ఇఎల్ వద్దా 136 కోట్లతో నూతనంగా నిర్మించిన బీహెచ్ఈఎల్ – లింగంపల్లి నూతన ప్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ నీ ఎమ్మెల్యే జిఎంఆర్ కలిశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి విస్తరణమూలంగా పటాన్చెరు పట్టణంలో ఎదురయ్యే ఇబ్బందులను వినతి పత్రంలో కేంద్ర మంత్రికి అందించారు. ప్రధానంగా విస్తరణ మూలంగా పటాన్చెరువు పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన వ్యాపార కేంద్రాలతో పాటు,



ప్రభుత్వ కార్యాలయాలు సైతం విస్తరణ మూలంగా కూల్చివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. సానుకూలంగా స్పందించే సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేయాలి

**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, మే 5 (జనం సాక్షి)**

ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను, క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇండ్ల నిర్మాణం పనులు ఎలా జరుగుతున్నాయని లబ్ధిదారుల ను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అందజేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు విడతల వారిగా 5 లక్షల రూపాయలను అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిధులు అందిస్తున్నందున లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని



అన్నారు. నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి అయ్యేవిధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో 55 బేస్‌మెంట్ దశలో, 8 ఇండ్లు ఇప్పటికే పూర్తయ్యాయని ముగ్గురు లబ్ధిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయల నిధులు విడుదలయ్యాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిర్మాణ దశలను బట్టి దశల వారీగా లబ్ధిదారులకు వారి ఖాతాలోనే నేరుగా మిగతా2లో



## ప్రజావాణికి 53 ఫిర్యాదులు

**గద్వాల నడిగడ్డ, మే 5 (జనం సాక్షి)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 53 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడి

**ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి**

**తెల్కపల్లి,మే,05 (జనం సాక్షి)**

తెలకపల్లి రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే అంశంతో అన్నదాతల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి ఎన్నో రకాల సహకారాలను అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని, రసాయనాలను తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, అవసరం మేరకు మాత్రమే యూరియాను వాడి ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించిన రసీదులను భద్రపరిచి కష్ట కాలంలో పంటల నష్టపరిహారాన్ని పొందాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం ఎన్నో రకాల సబ్సిడీలకు సంబంధించిన విత్తనాలు యంత్రాలు యంత్ర పరికరాలు సరఫరా చేస్తున్నదని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి జె టి ఏయు డీన్ డాక్టర్ సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, పాలెం వ్యవసాయ అసిస్టెంట్ డీన్, ప్రొఫెసర్స్ డాక్టర్ బి పుష్పవాణి, డాక్టర్ ఈ సత్య నారాయణ, ఎన్ సుమలత, మండల వ్యవసాయ అధికారి నర్మద, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంద పర్వత రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ జి రాజేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి రాజ్ కుమార్, మాజీ ఎంపిటిసి వెంకటయ్య గౌడ్, కేశవులు గౌడ్, మాజీ సర్పంచ్ సత్య పాల్ రావు, రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.





## శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం సాగు చేసుకోవాలి

**- ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు**

**రాయికోడు,మే5, (జనం సాక్షి) :** రైతులు ఆధునిక పద్ధతి ద్వారా వ్యవసాయం సాగు చేసుకుని అధిక దిగుబడులు సాధించుకోవాలని రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కచుర రావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదికలో రాయికొడ్, మునిపల్లి, వటుపల్లి మండలాలకు చెందిన ఆత్మ డైరెక్టర్లు ,రైతులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్మన్ కచూర్ రావు, రాయికోడు ఏ డి ఏ సత్యనారాయణ లు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియో పరుచుకోవాలని ఆయన సూచించారు. ఏడిఏ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు ఒకే పంట కాకుండా నాలుగు రకాల పంటలను సాగు చేసుకోవాలని ఆయన సూచించారు. వేసవి దూక్కులు లోతుగా దున్నుకోవాలని ఆయన రైతులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన అన్నారు. ఫార్మసి రిజిస్ట్రేషన్ ఏఈఓ ల వద్ద రైతుల నమోదు చేసుకోవాలన్నారు. మే 5 నుంచి జూన్ 5వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమంనిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ వట్టిపల్లి ఏఈఓలు సారిక రెడ్డి శ్రీనివాస్ అనిత, ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఒగ్గు శ్రీనివాస్, ప్రకాష్, పలువురు డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం వితరణ

**శివ్వంపేట మే 5 జనంసాక్షి:**



గంప సిద్ధిరాములు సుజాత దంపతులు శివ్వంపేట మండల పరిధిలోని దొంతి గ్రామంలో గల శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఆధీనంలో ఉన్న గోశాలకు సుమారు 40 వేల రూపాయల విలువ గల పశుగ్రాసాన్ని గోశాల నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తాకు సోమవారం అందజేశారు. గోశాలకు పశుగ్రాసం కొరత ఉందన్న విషయం తెలుసుకున్న గంప సిద్ధిరాములు సుజాత దంపతులు వారు గోశాలకు అందించిన సేవా సంకల్పాన్ని, వారి సేవా విధానాన్ని పలువురు అభినందించారు. గంప సిద్ధిరాములు కుటుం బానికి గోమాతల ఆశీస్సులు, దేవుడి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గోశాల తరఫున చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త, గంప సిద్ధిరాములు సుజాత దంపతులను అభినందించారు.

## సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**మల్దకల్ మే 5 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం సమ్మర్ క్యాంప్,ను పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం 15 రోజుల పాటు 6 ,7,8 తరగతుల విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, ఆంగ్లం, గణితం, గేమ్స్ తదితర అంశాలపై 4 గురు వాలంటరీలచే శిక్షణ ఉంటుందని, ప్రతి విద్యార్థికి అల్పాహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్,ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, రాజు, జయ రాముడు, తిరుమలేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫీజు ఉంటుందని, ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందు బాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాల న్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే, సహా యం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఇటిక్యాల తహసీల్దార్ వీర భద్రప్ప, ఎర్రవల్లి తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ అజార్ మొహినుద్దీన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి గోపాల్ రైస్ మిల్‌లో అగ్ని ప్రమాదం

**- లక్షల విలువ చేసే ధాన్యం బూడిద పాలు**

**పెబ్బేరు మే 5 (జనం సాక్షి)**

పెబ్బేరు పట్టణ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై గల శ్రీ సాయి గోపాల్ బాయిలర్ రైస్ మిల్ సోమారం సాయంకాలం అగ్నికి ఆహుతి అయింది. స్థానికుల కథనం ప్రకారం ప్రతిరోజు లాగానే ధాన్యం రైస్ మిల్లు పట్టడం సర్వసాధారణం. సాయంకాలం అనుకోకుండా ప్రమాదానికి గురికాగా మంటలు తీవ్ర స్థాయిలో మంటలు వ్యాపించాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట ఎండ తీవ్రతన తేల్చుకోలేకపోయారు. మంటల్లో ధాన్యం పూర్తిగా కాలిపోవడం దీంతో పాటు గన్ని బ్యాగులు ప్లాస్టిక్ సంబంధించిన వస్తువులు పూర్తిగా మంటల్లో కాలిపోయాయి. రైస్ మిల్ కార్మికులు తక్షణమే ఫైర్ ఇంజన్, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కొంత ఆలస్యమైనప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సుమారు లక్షల విలువచేసే వస్తువులు సామాగ్రి దగ్గిడమైనట్లు మిల్లు యజమాని హరినాథ్‌శెట్టి



ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై అగ్నిప్రమాదం జరగడంతో కొంత గందరగోళం ఏర్పడింది. గత ఏడాది ఇదే నెలలో మార్కెట్ యార్డులో గోదాంలో కోట్ల విలువ చేస్తే గండి బ్యాగులు ఖాళీ బూడిద అయ్యాయి. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దీంతోపాటు ప్రమాదంపై అనుమానాలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి

**- ఎంపీడీవో దామోదర్**



**చిన్న శంకరం పేట మే 5 (జనం సాక్షి) :**
జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నిర్వహించే పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలని సూచించారు. ప్రతి జాబ్ కార్డు ద్వారా 100 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజకుమార్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ఫస్ట్ ప్రైజ్ మనీ అందజేత



**శ్రీరంగాపూర్ మే 5 (జనం సాక్షి)**
శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామం లో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు మొదటి బహుమతిగా శ్రీరంగాపురం సింగిల్విండో చైర్మన్ జగన్నాథం నాయుడు ప్రైజ్ మనీ 30,000/- రూపాయలు మొదటి బహుమతి అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం 24 /4 /2025- నుండి నిన్నటి వరకు (4/5/ 2025) రోజు ముగింపు చేశారు. శ్రీరంగాపురం మండల సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, సత్యనారాయణ యాదవ్(మాజీ సర్పంచ్) ప్రైజ్ మనీ సీల్డ్స్ (30 వేల రూపాయలు)ను గెలుపొందిన క్రీడాకారులకు అందించారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని, అదేవిధంగా తమ గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు సహకరించిన పెద్దలకు, యువకులకు, క్రీడాకారులకు సత్యనారాయణ యాదవ్ మాజీ సర్పంచ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ప్రెసిడెంట్ జగన్నాథం నాయుడు, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్,మాజీ సర్పంచ్ సత్యం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కారల్ మార్క్స్ జయంతి

**గద్వాల నడిగడ్డ, మే 5 (జనం సాక్షి)**



కార్ల్ మార్క్స్ 207 వ జయంతి సందర్భంగా సోమవారం గద్వాలలోని సి పి ఐ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు టిపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ ప్రభాకర్ మాట్లాడుతూ కారల్ మార్క్స్ జర్మన్ శాస్త్రవేత్త,తత్వవేత్త, ఆర్థిక వేత్త, సోషలిస్టు విప్లవకారుడు అని, ఈయన మే 5, 1818 సంవత్సరంలో ట్రయల్ లోని చిన్న కుటుంబంలో జన్మించాడని,ఆ తర్వాత రాజకీయ తత్వశాస్త్రం చదువుకున్నాడని, యుక్త వయసులో మార్క్స్ ఏ దేశపు పౌరసత్వం లేని సమయంలో లండన్ లో జీవితం గడిపాడు. అలాగే లండన్‌లోని మరో జర్మన్ తత్వవేత్త అయిన ఫ్రెడరిక్ ఎంగెల్స్‌తో కలిసి అనేక పుస్తకాలు ప్రచురించాడని, అందులో కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, టీజీ రాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ,కార్మిక నాయకుడు వెంకట్రామిరెడ్డి ,మస్తాన్, హమాలీ సంఘం నాయకుడు శ్యాలి మియా,దీక్షిత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేయాలి

డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అజార్ మోహిను ద్దీన్, హౌసింగ్ పీ.డి శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

- చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి
- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి
- టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 5 (జనం సాక్షి)**

విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి ఆదర్శ్ నగర్‌లో గల స్పెక్ట్రా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అభినందన సభ, సన్మాన కార్యక్రమం పాఠశాల యజమాన్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల జగ్గారెడ్డి హాజరైనారు. ముందుగా పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శాలువా మెమొంటోతో నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువుతోపాటు సంస్కారం అవసరమని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పదవ తరగతిలో ర్యాంకులు



సాధించినప్పటికీ ఇంటర్మీడియట్ లో కూడా రాణించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి తరగతి గదిలో చదువుతోపాటు సంస్కారం నేర్పించిపై చదువులకు వెళ్లడానికి మార్గం చూపిస్తారని ఉపాధ్యాయులను కొనియాడారు. స్పెక్ట్రా పాఠశాలలో గత 5 సంవత్సరాలుగా 100 శాంతం ఉత్తీర్ణత సాధించడం ఉపాధ్యాయులు ఏ విధంగా కష్టపడుతున్నారు అర్థమవుతుందన్నారు. పాఠశాల విద్యార్థి



ని ఎం. అద్వైత 560 మార్కులు సాధించడంతో నిర్మల జగ్గారెడ్డితో పాటు, పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ అభినందించారు. సమావేశంలో పాఠశాల డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, పెంటా రెడ్డి, భాస్కర్, రవికుమార్ , ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# రైతులు అధైర్య పడవద్దు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

-పాలమకుల పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి

**నంగునూరు,మే 5 (జనం సాక్షి)**

రైతులు అధైర్య పడవద్దు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం అని పాలమకుల పిఎసిఎస్ చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి అన్నారు. మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలివానకు పి.ఎ.సి.ఎస్ పాలమాకుల సంఘానికి సంబంధించిన సెంటర్లు అప్పలాయచెరువు, మగ్దుంపూర్, ఖానాపూర్, మైసంపల్లిలో తూకం వేసిన ధాన్యం బస్తాలు తడిశాయి. ఈ విషయాన్ని సంఘ అధ్యక్షులు ఎల్లంకి మహిపాల్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లగా హరీష్ రావు జిల్లా సివిల్ సప్లై అధికారితో మాట్లాడి తడిసిన బస్తాలు రైస్ మిల్లుకు వెంటనే తరలించాలని సూచించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సమస్యను తెలపగానే స్పందించి పరిష్కరించిన మాజీ మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఇప్పటికే సగం మేరకు ధాన్యం కొనుగోలు జరిగాయని తెలిపారు. ధాన్యం అమ్ముకున్న రైతులు వారి పరదాలను ప్రస్తుతం కల్లాల్లో ధాన్యం ఉన్న రైతులకు ఇచ్చి సాయం చేయాలని కోరారు.

## రైతుకు ఐడి కార్డు.. ఆధార్‌తో అనుసంధానం



**న్యాల్ కల్, మే 05, (జనం సాక్షి) :**

అర్హత కలిగిన ప్రతి రైతుకు ఐడి కార్డు, ఆధార్ తో అనుసంధానం చేపట్టే కార్యక్రమం మండలంలో చురుగ్గా కొనసాగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశం మేరకు మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగుతుంది. సోమవారం న్యాల్ కల్ లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏఈఓ హీనా రాథోడ్ రైతుల నుండి వివరాలను సేకరించి ఆధార్ కార్డుతో అనుసంధాన కార్యక్రమం చేపట్టారు. 11 అంకెలతో రైతుకు ప్రత్యేకంగా నంబర్‌ను కేటాయించనున్నట్లు రైతులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న పథకాలు, రాయితీ పథకాల అమలు కోసం ఐడి కార్డుకు ఆధార్‌తో అనుసంధానం చేస్తూ.. పట్టాదార్ పాస్ బుక్ వివరాలు, ఫోన్ నెంబర్ వివరాలను నమోదు చేస్తున్నారు. భూమి రకం, పంటల సాగు, భూమి సర్వే నంబర్ వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసే కార్యక్రమం కొనసాగుతుంది. గ్రామానికి చెందిన అర్హులైన రైతులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులు నమోదు చేసుకోవాలని ఏఈఓ సూచించారు.

# పంటల మార్పిడితోనే మెరుగైన దిగుబడి

**న్యాల్ కల్, మే 05 (జనం సాక్షి) :**



ప్రతి ఏటా ఒకే రకమైన పంటలను సాగు చేయడం ఎంత మాత్రం సరికాదని, పంటల మార్పుతోనే భూసారం పెరగడం, పంటల సాగు ఖర్చు తగ్గడం, దిగుబడి పెరగడంతో అన్నదాతకు ఎంతో ప్రయోజనం కలుగనుందని పలువురు ప్రధాన శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మామిడిగి గ్రామంలోని రైతు వేదికలో శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. స్థానిక రైతులతో పాటు సమీపంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు హాజరయ్యారు. యూరియాను తక్కువగా వాడడం, అవసరం మేరకే రసాయనాలను వాడడం, భూసారాన్ని కాపాడుకోవడం, సాగునీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవడం, పంట మార్పిడి చేసి మెరుగైన ఆదాయాన్ని పొందడం, హరితహారాన్ని పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవడం, తదితర అంశాలపై వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ కె.చరిత్ కుమార్, అనిల్ కుమార్ లు అన్నదాతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి అభినాష్ వర్మ, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

- ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఉర్కొండ, మే 5,( జనం సాక్షి):**



క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ భావాన్ని పెంచుతాయని తెలియజేశారు. నాగర్ కర్నూలు జిల్లా ఉర్కొండ మండలంలోని ఊరుకొండ పేట జడ్పీహెచ్ఎస్ మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సోమవారం రోజు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఊరుకొండ పేట మాజీ ఎంపిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జర్పులవత్ రమేష్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉరుకొండ మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాసులు, ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ మట్ట కృష్ణ గౌడ్ విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అంతకుముందు పహల్గామ్ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల ఆత్మ శాంతికై రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతులమీదుగా రాచలపల్లి, ముచర్ల పల్లి జట్లకు టాస్ వేసి మ్యాచ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు ఆంజనేయులు, అశోక్ రెడ్డి, శ్రీశైలం, సిద్దు, ఇంతియాజ్, ఇరుజట్ల జట్ల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ రిలీఫ్ చెక్కులు అందజేత

**వెల్దండ మే 05 (జనంసాక్షి) :**



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో కాంటోనిపల్లి గ్రామపంచాయతీకి చెందిన కె. వెంకటయ్య 21000 వేల రూపాయలు, కూన ప్రేమలత 34000 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కంటోనీపల్లి మాజీ సర్పంచ్ రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు.

## బాలల హక్కులపై ఉపాధి కూలీలకు అవగాహన

**మాగనూర్ మే 5 (జనం సాక్షి):**



మండలంలోని అమ్మవల్లి గ్రామంలో సోమవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం, బాల్యకార్మిక చట్టం గురించి అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నర్సింహులు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం,అనాధ బాలలు, బాలికల ప్రాముఖ్యత,పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాలలు మిస్సింగ్ అయితే మిస్సింగ్ చైల్డ్, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 సమాచారం ఇవ్వాలని తెలిపారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న 1098కు కాల్ చేసి తెలియ జేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.



# గుంజేటిలో ఘనంగా బోనాల ఊరేగింపు

**న్యాల్ కల్, మే 05, (జనం సాక్షి) :** శ్రీ బీరప్ప స్వామి జాతరోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే జాతరొస్తవ కార్యక్రమం రెండవ రోజు ఉత్సవం ఘనంగా జరిగింది. ఉత్సవ వేడుకలో భాగంగా రెండవ రోజు సోమవారం మండలంలోని గుంజేట్టి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ బీరప్ప స్వామికి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయం నుండి మొదలుకొని గ్రామంలోని పలు ప్రధాన వీధుల గుండ బోనాల ఊరేగింపు నిర్వహించారు. కళాకారులు, భక్తులు పాట పాటలతో సందడి చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలతో ఊరేగింపు చేపట్టారు. బీరప్ప స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకు న్నారు. ఉత్సవ నిర్వాహక భక్తులు గొల్ల శివకుమార్ యాదవ్, శ్రీనివాస్, మల్లికార్జున్, శ్రీధర్, సాగర్, ప్రశాంత్, కృష్ణ, అడివప్ప, అప్పాజీ, బీరప్ప, మల్లన్న పాల్గొన్నారు.



## జనావాసాలు లేనిచోట సీసీ రోడ్లు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- జిల్లా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్

**వనపర్తి, మే 05 (జనంసాక్షి):**





వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డులో జనావాసాలు లేని చోట సీసీ రోడ్లు వేస్తున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని జిల్లా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా నేత షేక్ జహంగీర్ ఆరోపించారు. 31వ వార్డులో అనేక చోట్ల రోడ్స్,డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నివాస గృహాలు లేని చోట సీసీ రోడ్లు వేయడం కేవలం కాంట్రాక్టర్లకు లాభాలు, మున్సిపల్ అధికారులకు కమీషన్ల కోసమేనని ఆయన వెల్లడించారు. వార్డు బాగా విస్తరించి నందున రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల కొరకు అనేక ప్రతిపాదనలు వినతుల రూపములో ఇచ్చినా, వాటిని పట్టించుకోకుండా అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు వాళ్ళ కమీషన్ల కోసం నిర్మానుష్య ప్రదేశాల్లో నిర్మించడం ఎవరికి లాభమో అధికారులు సమాధానం చెప్పాలని, అలాగే సంబంధిత పనుల పర్యవేక్షణ చేసిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ మండల పార్టీ యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్

**వెల్దండ మే 05 (జనంసాక్షి) :**



మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన ఎనుముల లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన బిఆర్ఎస్ మండల నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఉదయం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.3000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. లింగమ్మ మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు లిచిన్న జంగయ్య, మార్కండేయుడు, చిన్న సైదయ్య, శ్రీను, బాలు, శివ, శ్రీకాంత్, అంజి, గోపాల్‌లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగద్గురు ఆది శంకర చార్యుల జయంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 5 (జనం సాక్షి):**

నారాయణపేట శక్తి పీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద పురోహిత్ ఆధ్వర్యంలో సోమవారం దేవుజి నివాసంలో జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆది శంకర చార్యుల కు అత్యంత ఘనంగా పంచామృత అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో స్వామి శాంతానంద పురోహిత్ జగద్గురు ఆది శంకరాచా ర్యుల వారి జీవిత చరిత్రను ప్రవచన రూపకంగా తెలియ జేసి భక్తులకు అనుగ్రహ ఉపదేశం చేశారు.ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నేడు రైతు నేస్తం, వీడియో కాన్ఫరెన్స్

- మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్

**కృష్ణ,మే5 (జనం సాక్షి):**



కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో, ఈ నెల 6న మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రైతులు, విత్తన నాణ్యత, మొలక శాతం,పరిక్ష, అవగాహన కార్యక్రమం ఉంటుందని, రైతు నేస్తం, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుసుకోవచ్చు అని అందుకు మండలంలోని రైతులందరూ, ముడుమాల్ గ్రామ రైతు వేదికలో పాల్గొనాలని కోరారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పి యోగేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

## పదిలో విద్యార్థుల అద్భుత విజయం

- శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే శ్రీహరి

**మక్తల్, మే 5 (జనంసాక్షి)**



ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో స్థానిక శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. సాంఘిక శాస్త్రంలో నూటికి నూరు మార్కులు, గణితంలో 99 మార్కులు సాధించిన విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీహరి విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాధించిన ఈ విజయం పాఠశాలకే కాకుండా వారి తల్లిదండ్రులకు, గురువులకు కూడా గర్వకారణ మన్నారు. ముమ్ముందు కూడా ఇదే స్ఫూర్తితో రాణించి, మక్తల్ పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బికేఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు బాలకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రవికుమార్, మార్కెట్ డైరెక్టర్ సలాం, రంజిత్, శ్రీనివాసులు, పాఠశాల కరస్పాండెంట్ డి.వి. చారి, విజయ్ భాస్కర్ రెడ్డి, సతీష్, అబ్రేష్, ఫయాజ్, కౌశిక్, మంచి మార్కులు సాధించిన విద్యార్థులు నాజియా, రవిరత్నం, చంద్రహాస్, వైష్ణవి, వాసవి, మధుప్రియ, విష్ణు, శివకుమార్, లక్ష్మి, విజయలక్ష్మి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను అందరూ కొనియాడారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి, మే05 (జనంసాక్షి):**

మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డుకు చెందిన ప్రముఖ ఫోరెన్సిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఏషమోని రవి కుమార్ అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం మృతుడి కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఆయన పార్థివ దేహంపై పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. ఫోరెన్సిక్ నిపుణుడిగా డాక్టర్ ఏషమోని రవి కుమార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. 28వ వార్డుకు చెందిన రిటైర్డ్ మున్సిపల్ మేనేజర్ గుడి బండ ఎల్లారెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించగా, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విషయం తెలుసు కొని వారి ఇంటికి వెళ్లి పులమాల వేసి నివా ళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, గులం ఖాదర్, రవి ప్రకాష్ రెడ్డి ,చిట్యాల రా ము, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** దేశ వ్యాప్తంగా జన కుల గణన చేపట్టాలని ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కుల గణన చేపట్టలేక పోయిందని అన్నారు.కానీ తెలంగాణలో చేపట్టిన తప్పుల తడక కుల గణన దేశానికే రోల్ మోడల్ అని చంకలు గుద్దుకుంటు న్నారని అది రాంగ్ మోడల్ అని విమర్శించారు. దేశ చరిత్రలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయం 140 కోట్ల ప్రజలకు లబ్ధి చేకూరు తుందన్నారు. కులగణన చేపట్టడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు,రిజర్వేషన్లు అభించి కులాల వారీగా న్యాయం జరుగుతుందనీ అన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి : బిఆర్ఎస్

**కృష్ణ మే 5 (జనం సాక్షి):**



మండలంలోని పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులకు అక్రమ ఇసుక రవాలను అరికట్టాలని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోని వైనం,,కృష్ణానది నుండి రాత్రి వేళలో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుందని ఈ అక్రమ ఇసుక రవాలను సంబంధిత అధికారులు వెంటనే అరికట్టాలని బిఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వై. శివప్ప సోమవారం తెలిపారు. కృష్ణ నదిలో నుంచి రాత్రి వేళలో జోరుగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుందని మండల బిఆర్ఎస్ నాయకులు సంయుక్తంగా శనివారం తాసిల్దార్ వెంకటేష్‌కు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నవీద్‌కు వినతి పత్రాలు అందజేసిన ఈ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కృష్ణానది నుండి రాత్రి వేళలో టిప్పర్ల ద్వారా విచ్చలవిడిగా అక్రమంగా ఇసుక తరలిస్తూ కొన్ని వేలకు వేలు సొమ్ము చేసుకుంటున్నారని ఈ అక్రమ ఇసుక రవాణానుకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీ సు కో వా ల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అంబ్రేషన్, శంకర్ నాయక్, బిఆర్ఎస్ ఉపాధ్య క్షులు మహా లింగ, ఉపాధ్యక్షుల భీము మాజీ ఎంపిటిసి దేవేంద్రప్ప, గుర్జాల్ వెంకటేష్, సి సురేష్ గుడేబల్లూర్, తేజ ఆలంపల్లి, బరం రెడ్డి, కృష్ణ, సురేష్ మడివాళ, కృష్ణ, నరసింహ రెడ్డి, అయిన పూర్ లక్ష్మణ్, చేగుంట ఎస్ లింగప్ప, చేగుంట, బిఆర్ ఎస్ కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల,మే,05( జనం సాక్షి)**
విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీస్తే దేశ భవిష్యత్తుకు దోహదపడుతుందని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సోమవారం లింగాలలో ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాన్ని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి సందర్శించి,తన ఇద్దరు పిల్లలను చేర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా విద్యతోపాటు సృజనాత్మకత, కళలు, క్రీడలు, జీవన నైపుణ్యాలు నేర్చుకోవడానికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇటువంటి క్యాంపులు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఇంటి వద్ద సమయం వృధా చేయకుండా సమ్మర్ క్యాంపు ద్వారా కొత్త నైపుణ్యాల్లో మెలకువలు నేర్చుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే స్వీయ క్రమశిక్షణతో కలిగి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చునని అన్నారు. ప్రతి ఒక విద్యార్థిలో అనేకమైన నైపుణ్యాలు దాగి ఉంటాయని వాటిని వెలికి తీసి దాన్నే లక్ష్యంగా పెట్టుకొని దానికోసం కృషి చేయాలన్నారు.లక్ష్యం ఎంచుకొని చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీసే ఈ సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు వేసవి వినోదాన్ని పంచడం,సరదాగా ఉండడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి వేసవి శిక్షణ శిబిరం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్యూటర్లు పిఈటి అబ్దుల్లా, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం



**ముక్తల్, మే 5 (జనంసాక్షి):**
ముక్తల్ పట్టణంలోని లయన్స్ సేవా భవనంలో పాలమూరు కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో, విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి సోమవారం తెలిపారు. ఈ శిబిరం లో సుమారు 60 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 40 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. వీరందరినీ తదుపరి చికిత్సల కోసం పాలమూరులోని రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిం చడంతో పాటు, అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేయనున్నట్లు డీవీ చారి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇదివరకే వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి అంజన్ ప్రసాద్, సభ్యులు మామిళ్ల పృథ్వీరాజ్, కంటి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో మే 05 జనంసాక్షి**
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్యతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి



ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- జగ్ మోహన్ సింగ్

**నారాయణపేట జిల్లా బ్యూరో( జనం సాక్షి)**
15 ఏళ్ల వయస్సులోనే దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని వీర మరణం పొందిన షహీద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మక్తల్ చౌరస్తాలో సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ విగ్రహాన్ని భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జగ్ మోహన్ సింగ్ మాట్లాడారు. పిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ పాల్గొని వీరోచిత పోరాటం చేశారని, ఆయన పోరాటాన్ని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అంతకుముందు జగ్ మోహన్ ను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐఎంఎల్



నాయకులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, గోపాల్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, నందుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బైకు ఢీకొని మహిళ మృతి

**రేవల్లి, మే 5 (జనంసాక్షి)**
బైకు ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన గోపాల్ పేట్ మండలంలో చోటు చేసుకుంది. నర్సింగయ్య పల్లి గ్రామానికి చెందిన రాకాసి సుగుణమ్మ భర్త ప్రతాపరెడ్డి వయసు 62 సంవత్సరాలు, కులం రెడ్డి, మృతి వ్యవసాయం, వీరికి ఒక కుమార్తె కలదు. రాకాసి అనసూయమ్మ భర్త రుక్మారెడ్డి వీరితో పాటు మరికొంతమంది కలిసి ప్రతిరోజు ఉదయపు నడక కోసం వెలుచుండేవారు. సోమవారం కూడా సుగుణమ్మ ఉదయపు నడకకు వెళ్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైపు రోడ్డుకి ఎడమ పక్కన పోవుచుండగా, వెనకనుంచి షేక్ ఖాజా తండ్రి ఉస్మాన్ తన బైక్‌తో అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి సుగుణమ్మను ఢీ కొట్టగా ఆమె కింద పడింది. వెంటనే అదే సమయంలో వెనకవైపు నుంచి ఒక గుర్తు తెలియని బైకు రైడర్ అతివేగంగా, జాగ్రత్తగా వచ్చి కింద పడిన ఆమెను ఢీ కోటగా ఆమె అక్కడికక్కడే చనిపోయింది అనసూయమ్మకు రెండు మోకాలకు రక్త గాయాలు అయ్యాయి యి భర్త ప్రతాప్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.





## నిజమైన ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**వనపర్తి బ్యూరో మే 05 జనంసాక్షి**
వనపర్తి మున్సిపాలిటీలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను రద్దుచేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు ఏ.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఎం.వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ఎంపికలో, రాష్ట్ర ప్రభుత్వ సూచనలను పక్కనపెట్టి కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కమిటీ వేసి, కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేరు చేర్చి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చేసే ప్రభుత్వ సహాయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన నిధులు కూడా ఉన్నాయని, ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ పథకం కాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ బిజెపి నాయకులు 28వ వార్డు మాజీ కౌన్సిలర్ ఏ.మంజుల, గోపాల్ యాదవ్, ఎస్సీ మోర్చా, మాజీ జిల్లా అధ్యక్షులు ఏ.కుమార్, జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఏ.రాజశేఖర్ గౌడ్, పట్టణ నాయకులు శ్రీకాంత్ ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చికాగో అమరుల స్ఫూర్తితో పోరాడాలి : రమేశ్



**వనపర్తి బ్యూరో మే 05 జనంసాక్షి**
అమెరికా చికాగో నగరంలో 8 గంటల పని దినం, పనికి తగ్గ వేతనం కోసం పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ ల రద్దు కై పోరాడాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల్లో భాగంగా గోపాల్పేట మండలం ఏదుట్లలో సిపిఐ అరుణ పతాకాన్ని గ్రామ శాఖ కార్యదర్శి కురుమూర్తి ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. దేశంలో కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రం ఒక్క కలం పోటుతో 4 లేబర్ కోడలుగా మార్చిందన్నారు. 4 కోడులు కార్మికుల పాలిట ఉరితాళ్లుగా మారా యన్నారు. లేబర్ కోడుల వల్ల కార్మి కులు సంఘం పెట్టుకునే హక్కు ,సమ్మె చేసే హక్కు, పనికి తగ్గ జీతం అడిగే హక్కు, 8 గంటల పని దినం లేకుండా పోయిందన్నారు. 139 ఏళ్ల క్రితం చికాగో అమరుల పోరాటం ఫలితంగా సాధించిన 8గంటల పని దినాన్ని నరేంద్ర మోడీ 12 గంటలకు పెంచారన్నారు. కార్మికుల శ్రమను సంపన్నులకు దోచి పెట్టేందుకు నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారన్నారు. దీనికి వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతోందని కార్మిక లోకం పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్మిక కర్షక యువత మహిళ విద్య ఉద్యోగ వర్గాల హక్కుల సాధనకు సిపిఐ లో చేరాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జె.చంద్రయ్య, గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, స్థానిక నాయకులు కురుమూర్తి,కరీం, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో దుడ్డే హతం

**చేర్యాల మే 05 (జనంసాక్షి) :**



చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో దుడ్డేపై కుక్కలు దాడి చేసి హతమార్చిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధిత రైతు ఉత్కం యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి మాదిరిలాగా తన వ్యవసాయ బావి వద్ద ఆదివారం సాయంత్రం కట్టేసి ఉంచిన దుడ్డేను సోమవారం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూసేసరికి కుక్కలు దాడి చేసి తన దుడ్డేను హతమార్చినట్లు గుర్తించారు. కుక్కల బెడద నుండి పశువులను కాపాడాలని కోరారు.





## సాకి చెరువు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**పటాన్చెరు మే 5 (జనంసాక్షి)**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో 60 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న చెట్ల పొదల తొలగింపు పనులను సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 7 కోట్ల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతు న్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ ఎఫ్ ఆర్ ఓ ప్రణీత్ కౌర్, డిఆర్ఓ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రైజ్ మనీ సీల్డ్స్ అందజేసిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**శ్రీరంగాపూర్ మే 5 (జనం సాక్షి) :** శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోరిక మేరకు వారి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లెల చిన్నారెడ్డి గారితనయుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఏఐపిసి నేషనల్ కోఆర్డినేటర్ ప్రైజ్ మనీ రూ. 20000 అందజేశారు. శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ సీల్డ్‌ను ఇచ్చారు. డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి బిజీగా ఉన్నందున క్రికెట్ టోర్నమెంట్ కొనసాగింపుగా శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ బహుమతుల ప్రధానం చేయాలని సూచించారు. రాములు యాదవ్ ప్రైజ్ మనీ సీల్డ్‌ను గెలుపొందిన క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు కలిసి పని చేయడం నేర్పిస్తుందని తమ గ్రామానికి సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, పిఎసిఎస్ ప్రెసిడెంట్ జగన్నాథం నాయుడు, మాజీ సర్పంచ్ సత్యం యాదవ్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నిలువు దోపిడీ

**గద్వాల్ రూరల్ మే5 జనంసాక్షి**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వున్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పేద ప్రజలను నిలువు దోపిడి చేస్తున్న సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. పురిటి నొప్పులతో డెలివరీ కొరకు హాస్పిటల్‌కి వెళ్తే 60,000 వేల రూపాయలు వసూలు చేసి అది చాలక మరల మెడికల్ సర్టిఫికేట్ కొరకు అదనంగా డబ్బులు చెల్లించాలంటూ వారిని డిమాండ్ చేస్తున్నారు. విషయాన్ని జిల్లా వైద్య అధికారికి గత నెలలో తెలియపరిచిన ఇప్పటికి కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదనీ చర్యలు తీసుకోకపోవడం వెనక ఎలాంటి ఆంతర్యం ఉందో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ విషయాలపై సమగ్ర విచారణ చేపట్టి ఆసుపత్రికి వచ్చిన రోగులకు తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## చెట్టును ఢీకొన్న టాటా ఏసీ

**గద్వాల్ రూరల్ మే5 జనంసాక్షి :**



గద్వాల నుంచి రాయచూరుకు వెళ్లే రహదారిలో ధరూర్ మండలం అల్లపాడు పరిధిలోని తాయమ్మ మిట్ట దగ్గర ప్యాసింజర్‌తో వెళ్తున్న టాటా ఏసీ అదుపుతప్పి చెట్టుని ఢీ కొనడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆటోలో సుమారుగా 20 మంది వరకూ ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులకు ఎటువంటి గాయాల కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గూడ్స్ వాహనాలలో ప్యాసింజర్ ని తరలించడం వల్ల గతంలో పల్లు ప్రమాదాలు సంభవించాయి, అయినప్పటికీ సంబంధిత అధికారులు వీటిపై తగిన చర్యలు తీసుకోకపోవడంతో మరల అవే ఘటనలు పునరావృతం అవుతున్నాయి. ఇప్పటికైనా గూడ్స్ వెహికల్‌లలో ప్యాసింజర్ తరలించడాని అరికట్టాలని ప్రజలు వాపోతున్నారు.

కృత్రిమ మేధతో కూడిన విద్యా బోధనలో

# నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ

**డిఈవో రమేష్ కుమార్ ను సత్కరించిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే5(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లాలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్)తో కూడిన విద్యా బోధనకు 22 పాఠశాలల విద్యార్థుల 100% ఆన్లైన్ నమోదుచేసి రాష్ట్ర స్థాయిలో రాణించినందుకు ఆదివారం హైదరాబాదులో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా డిఇఓ రమేష్ కుమార్ ను అభినందించి శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఏఐతో కూడిన బోధనకు ఎంపిక చేసిన 22 పాఠశాలల్లో చదువుతున్న 3వ,4వ,5వ తరగతుల 285 మంది విద్యార్థులను ఆన్లైన్ నమోదు చేసి 100 శాతం అమలు చేస్తూ ప్రతిభ చాటుతున్న నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచింది. ఆదివారం హైదరాబాదులో డిఇఓల సమావేశంలో నాగర్ కర్నూల్, రంగారెడ్డి, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు విద్యార్థుల్ని 100 శాతం అంతర్జాలంతో పాఠ్యాంశాలను బోధించి, విజయవంతంగా అమలు ఉన్నందున ఆయా జిల్లాల డిఇఓలను రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా అభినందించి శాలువాతో సత్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్)తో కూడిన విద్యా బోధనలోను రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ స్థానంలో నిలిచేలా కృషి చేసిన సెక్టోరిల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయు లను డిఇఓ రమేష్ కుమార్ అభినందించారు. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద ఏఐతో కూడిన బోధన తరగతులతో చేపట్టిన పాఠశాలల విద్యా బోధనతో పాటు వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని పాఠశాలల్లో అమలు చేసి మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు గణనీయంగా పెంచడంతోపాటు 3, 4, 5 తరగతుల విద్యార్థులు తెలుగు బాగా చదివేలా, గణిత శాస్త్రంలో పట్టు సాధించేలా కృత్రిమ మేధ బోధనలు విద్యార్థులు తల్లిదండ్రులను బాగా ఆకట్టుకున్నాయని తెలిపారు.ఏఐ తరగతుల బోధనలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుతుందని డిఇఓ రమేష్ కుమార్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీశేష దాసుల రథోత్సవం



**మల్దకల్ మే 5(జనంసాక్షి)**

ఆదిశిల క్షేత్రం మల్దకల్ లో కొలువైన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. సోమవారం మధ్యారాదన సందర్భంగా పవమాన హోమం నిర్వహించారు. శ్రీ శేషదాసుల ఉత్సవ విగ్రహంతో రథోత్సవాన్ని వందలాది భక్తుల మధ్య నిర్వహించారు. దేవాలయం నుండిశేషదాసుల కట్ట వరకు నిర్వహించి అనంతరం వేద పండితులు మంత్రాలయం రాఘవేంద్ర చారి, పవమానాచారి, బెంగళూరు గురు ప్రసాద్ చారి, హైదరాబాద్ జయ రామాచారి, శశాంకదాస్‌లు పురాణ ప్రవచనాలు వినిపించారు. అనంతరం వెంకోబరావు కుమారుడు వరదెంద్ర సంగీత కచేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేషదాస వంశీయులు శేషగిరిరావు, దీరేంద్ర దాస్,రాఘవేంద్ర దాస్, విష్ణు,శశాంక, ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, భీమసేన చారి,చాగాపురం ప్రదీప్, మోహన్ రావు,రమేష్, గిరి రావు,మధుసూదన్ రావు, బాబురావు,మనోహర్ రావు, సీతా రామరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు కేటీ దొడ్డి ఎంఈఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

## పిడుగుపాటుకు పాడి గేదె మృతి

**నంగునూరు,మే 5 (జనం సాక్షి)**



పిడుగుపాటుకు గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ మేరకు అక్కెనపల్లి గ్రామంలో జొంగోని యాదగిరికి చెందిన పాడి గేదె పిడుగు పడి మృతి చెందింది. గేదె విలువ సుమారు ఒక లక్ష వరకు ఉంటుందని తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు

## కార్మికుల రక్తంతో తడిసిన జెండే.. ఎర్రజెండా



**రేవల్లి, మే 5 (జనంసాక్షి)**

ప్రజా పోరుబాటలో ప్రజా సేవలో సీపీఐ పార్టీ పల్లెల్లో, పట్టణాల్లో నిరంతరం తన వంతు పోరాటాలు చేస్తూనే ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. 'మే' డే దినోత్సవ సందర్భంగా సోమవారం మండలంలోని నాగపూర్ గ్రామంలో జిల్లా సీపీఐ పార్టీ ముఖ్యనేతల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కార్మికుల కోసం లక్షలాది మంది కార్మికులు చికాగో నగరంలో రోడ్లపైకి వచ్చి నిరసన చేస్తే, వారిపై పెత్తందారుల వర్గం కాల్పులు చేపట్టడంతో కార్మికుల రక్తంతో తడిసిన జెండా ఎర్రజెండన్నారు. అనంతరం తెలంగాణ మెడికల్ కాంట్రాక్టర్ యూనియన్ ఏఐటీయూసి కార్యదర్శి సురేష్ రేవల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. హాస్పిటల్ కార్మికులను పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి కనీసం 26వేల వేతనం చెల్లించాలన్నారు. వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, సురేషు, చంద్రయ్య, శేఖర్, ఆంజనేయులు, హరీష్, చంద్రం, నాగరాజు పాల్గొన్నారు.

## రేవల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మేడే వేడుకలు



**రేవల్లి, మే 05 (జనంసాక్షి)**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దివాలా కోరు కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ పిలిపించారు. మే డే వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి మేడే సంబరాలు ఘనంగా నిర్వహించారు. పి.సురేష్ మాట్లాడు తూ అశేష త్యాగాలు చేసి బ్రిటిష్ కాలము నుండే సాధించుకున్న 44 కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూర్పు పొడుస్తూ సవరణల పేరుతో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ప్రైవేట్ యాజమాన్యాలకు దోపిడి శక్తులకు బహుళ జాతి కార్పొరేట్ ఆర్థిక నేరగాలకు అనుకూలంగా నాలుగు కోడ్లుగా తీసుకు వచ్చారని మండిపడ్డారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు మాట్లాడుతూ త్యాగదనులతో ఎరుపెక్కి ప్రపంచవ్యాప్తంగా ఎగిరిన మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధనకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా నేతలు రమేష్,జే. చంద్రయ్య, కురుమయ్య, ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుదీప్, నర్సింగ్ ఆఫీసర్ పరమేశ్వరి,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధిపై మున్సిపల్ అధికారులతో సమీక్ష

**- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి టౌన్ మే 5(జనం సాక్షి)**

సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సరఫరా అంశంలో నెలకొన్న ఇబ్బందులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు మంచినీటిని అందించాలని సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, రానున్న వానకాలం దృశ్య పూడికలు తీసి రహదారులపై వర్షపు నీరు నిలకుండా, పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పట్టణాల్లో వీధి దీపాలతో లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని , వీధి దీపాలు లేని చోట అమర్చాలని తెలిపారు. డంపింగ్ యార్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్ష కాలం దృష్టిలో ఉంచుకొని డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రజల వినతుల కు స్పందించి వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌవన్, డీఈఈ ఇంతియాజ్,



ఆర్.వెంకటేశ్వర్లు, జీవి శ్రీనివాస్, విఠల్ ,శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ తహసిల్దార్‌గా శ్రీనివాస్



**తూప్రాన్ మే 5 (జనం సాక్షి):** తూప్రాన్ మండల తహసిల్దార్‌గా టి.శ్రీనివాస్ సోమవారం ఉదయం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పని చేసిన తహసిల్దార్ విజయలక్ష్మి నర్సాపూర్ డి.ఏ.ఓగా బదిలీపై వెళ్లారు.

## రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**- బిఆర్ఎస్ నాయకుడు అత్తెల్లి నాగరాజు**



**చిన్న శంకరంపేట మే 5 (జనం సాక్షి) :** విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అత్తెల్లి నాగరాజు అన్నారు. ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు దాదాపుగా రూ.800 కోట్ల మేర ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పాకిస్తాన్ వారిని వెంటనే వారి దేశానికి పంపించండి






**- భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం**

**జిన్నారం మే 5(జనంసాక్షి)**

తెలంగాణలో ఉన్న పాకిస్తాన్ వారిని వెంటనే వారి దేశానికి పంపించాలని గుమ్మడిదల బిజెపి మండల అధ్యక్షులు కావలి ఐలేష్ డిమాండ్ చేశారు. సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎస్సైతో పాటు తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయం, ఎంఈఓలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ ఇటీవల మన దేశంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన మరణకాండకు నిరసనగా గుమ్మడిదల మండలంలోని గ్రామాలలో ఇంకా ఎవరైనా పాకిస్తాన్ దేశస్తులు ఉంటే వారిని వెంటనే గుర్తించి వారి దేశానికి పంపించాలని ఉన్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక గుమ్మడిదల పోలీస్ స్టేషన్, తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయం, మండల విద్యాధికారి కార్యాలయాలలో భారతీయ జనతా పార్టీ గుమ్మడిదల బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా ఓబీసీ కార్యదర్శి చిన్నంశెట్టి ఉదయ్ కుమార్,గుమ్మడిదల మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బిచ్చగారి రాంరెడ్డి, కానుకుంట ముత్యాల గౌడ్, బూత్ అధ్యక్షులు కొత్తపల్లి మధు గౌడ్, సోముల సత్యనారాయణ, దోమడుగు వెంకటరామిరెడ్డి, తుజల్పూర్ రాజు,దోమడుగు సంజీవ,గంగాగౌడ్, బోస్ నాయక్, సీనియర్ కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి

**- నంగునూరు మండలం వ్యవసాయ అధికారి గీత**

**నంగునూర్, మే 5 (జనం సాక్షి)**



మండలంలో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ (ఫార్మర్ రిజిస్ట్రీ) సోమవారం రోజు నంగునూరు మండల కేంద్రంలోని అన్ని రైతు వేదికలో ప్రారంభించారు. ఈ ప్రక్రియ జూన్ 6వ తేదీ వరకు జరుగుతుంది. రైతువేదికలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి తమ పరిధి లోని గ్రామాల రైతులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు.

# బంధం కొమ్ము రహదారి విస్తరణ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరువు మే 5(జనంసాక్షి)**

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్, లాలాబావి, పెద్ద చెరువు మీదుగా బంధం కొమ్ము వరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 23 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. బంధం కొమ్ము పరిధిలో విద్యుత్ స్తంబాల తరలింపు, నూతన లైన్ల ఏర్పాటు కోసం గతంలో 4 కోట్ల 70 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులు తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వాణి నగర్ నుండి పెద్ద చెరువు వరకు రహదారి విస్తరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. అతి త్వరలో మిగిలిన పనులను సైతం పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎమ్మార్వో వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, విద్యుత్ శాఖ డీఈ భాస్కర్ రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులను ఉపయోగించుకోవాలి

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**చిలప్ చేడ్, మే5 జనంసాక్షి :** భూభారతి రెవెన్యూ సదస్సులను మండలంలోని రైతులు అందరు వినియోగించుకోవాలని నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల భూ సమస్యలను పరిష్కరించువడానికి వీలు కల్పిస్తూ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని రహీం గూడా గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రైతులతో మాట్లాడుతూ రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ మహేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ సహదేవ్,డిప్యూటీ తాసిల్దార్ సింధుజ, ఆర్ఐ సునీల్, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి,బెస్త లక్ష్మణ్, యాదగిరి,వెంకట్ రెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలి

**- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయాలి**

**- భైరి శంకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు**



**నంగునూరు, మే5(జనం సాక్షి)**

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షాలకు కాయలు రాలిపో యిన మామిడి తోటలను సోమవారం పరిశీలించారు. సిద్దిపేట నంగునూరు మండలంలోని సిద్దన్నపేట, నంగునూరు, మగ్దుంపూర్ గ్రామాల్లోని తోటలను పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా భైరి శంకర్ మాట్లాడుతూ మామిడి తోటల్లో కాయలు పూర్తిగా రాలి పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం పెట్టుబడి కూడా మిగిలే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు వినియోగించుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు వాసరి యాదమల్లు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, పప్పు సురేందర్ రెడ్డి, కోల సతీశ్ గౌడ్, పలారపు భాస్కర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

## యూడిఐడి సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**సంగారెడ్డి ప్రతినిధి, మే 5 (జనం సాక్షి)**

యూడిఐడి సదరం క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యశాఖ కోరింది. 2025 సంవత్సరంకు సంబందించి యూడిఐడి (సదరం) క్యాంప్ ఈనెల 8,13,16, 20, 23, 27 30వ శిబిరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంగారెడ్డి లో నిర్వహింతున్నారు. యూడిఐడి పోర్టల్లో పునరుద్దరణ మరియు కొత్తగా ధరఖాస్తు కొరకు నిరంతరం స్లాట్స్ బుక్ చేసుకొనే అవకాశం ఉంది. కావున యూడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ రిజిస్టర్ చేసుకొని తర్వాత ఫోన్ కాల్ ద్వార కానీ మెసేజ్ ద్వారా కానీ మీకు సందేశం అందినవారు మాత్రమే క్యాంప్ నకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంగారెడ్డి కి హాజరు కావాలని తెలిపారు. క్యాంప్ నాకు వచ్చేవారు స్లాట్ పేపర్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్ ఫోటో తోపాటు సంబధిత మెడికల్ రిపోర్ట్స్ తప్పనిసరిగా తీసుకొని హాజరు కావాలని తెలిపారు. సదరం శిబిరమునకు హాజరయ్యే వారు స్లాట్ బుకింగ్ రసీదు తప్పనిసరగా తేవాలన్నారు. ఏ రకమైన దివ్యంగత్వం అయితే ఉంటుందో దానికి సంబంధించిన స్లాట్ మాత్రమే నమోదు చేసుకోవాలన్నారు. స్లాట్ పేపర్, ఆధార్ కార్డు, పాస్ ఫోటో సంబందిత మెడికల్ రిపోర్ట్ తప్పనిసరి వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

**అల్లాదుర్గం మే 5 (జనంసాక్షి)**

అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు తాసిల్దార్ మల్లయ్య, వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా సోమవారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన ఆయా గ్రామాల లబ్ధిదారులకు 28 కళ్యాణ లక్ష్మి , షాధి ముబారక్ చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల శేశారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటుందని, పేదల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, చంద్ర శేఖర్ చెన్నప్ప , ప్రభు, యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్,కిసాన్ సెల్ నాయకులు బేతయ్య,కోంక శ్రీశైలం,జైపాల్ , తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు సన్మానం

**చేర్యాల మే 05 (జనంసాక్షి) :**

మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచా యతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వ్యవసాయ అధికారులకు ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన చేర్యాల మండల వ్యవసాయ అధికారి పులి భోగేశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికారి అఖిలకు పూల మొక్కలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, సిపిఐ డివిజనల్ నాయకులు జంగిలి యాదగిరి, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ఫోన్ దొంగల రిమాండ్




**బిజినపల్లి మే 5 జనం సాక్షి :**
వివిధ ప్రాంతాలలో సెల్ఫోన్లు దొంగతనం చేసిన ఐదుగురు నిందితులను పట్టుకొని రిమాండ్ చేసినట్లు ఎస్సై కే శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు కొంతకాలంగా వివిధ ప్రాంతాలలోని బస్టాండ్లలో సంతలలో సెల్ఫోన్లను దొంగతనం చేసిన కిందితులను సిసి కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. విచారణలో నిందితుల నుంచి 17 సెల్ఫోన్లు, ఒక కారు స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాపార సముదాయాలు దగ్గర ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరగకుండా నివారించుకోవచ్చని సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ట్రాక్టర్ కిందపడి బాలుడు మృతి

**రేవల్లి, మే 5 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని కేషంపేట్ గ్రామానికి చెందిన భరత్ కుమార్ తండ్రి శంకర్, ట్రాక్టర్‌పై నుంచి కింద పడి చనిపోయాడు. ఆదివారం రాత్రి పాత తాండ రోడ్డులో ఉన్న పొలం దగ్గరికి వడ్లకు కవర్ కప్పడానికి ఇద్దరు కొడుకులతో కలిసి వెళ్ళాడు. తర్వాత రాత్రి 08 గంటలకు పొలం నుండి ఇంటికి వస్తుండగా, శంకర్ బైక్‌పైన వెళ్ళగా ఇద్దరు కొడుకులు రాజు, భరత్ కుమార్‌లను ట్రాక్టర్ డ్రైవరు రాముడు ట్రాక్టర్ ఇంజిన్ పైన ఇద్దరు పిల్లలను కూర్చోబెట్టుకొని వెళ్తుండగా మార్గ మద్యాల్లో ఎదురుగా ఒక వాహ నం రావడంతో సడన్ బ్రేక్ వేయటంతో ట్రాక్టర్ ఇంజిన్ పైన కూర్చున్న భరత్ కుమార్ ఇంజిన్ పైనుండి జారీ పడి అదే ట్రాక్టర్ ఇంజిన్ వెనక టైర్ కింద పడి చనిపోయాడు. ట్రాక్టర్ ఇంజిన్ ను నిర్లక్ష్యంగా నడిపినటువంటి డ్రైవరు రాముడు పైన మృతుని తండ్రి శంకర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి మండల ఎస్సై పి. రజిత తెలిపారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

**- చేర్యాలలోపట్టించుకోని అధికారులు**
**- దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు**

**చేర్యాల మే 05 (జనంసాక్షి) :**

చేర్యాల సినిమా థియేటర్ ఆవరణలో చేర్యాల – జనగామ జాతీయ రహదారికి ఆనుకొని కొత్తగా నిర్మించిన డ్రైనేజీ కాలువ అసంపూర్తిగా వదిలి వేయడంతో అస్తవ్యస్తంగా తయారై మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసనతో పాటు దోమలు విజృంభించడంతో మెయిన్ రోడ్డుపై షాపులు నిర్వహించే వర్తకులు, షాపు యజమా నులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి పూర్తయిన డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా కాకపోవడంతో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. డ్రైనేజీ వ్యవస్థ ఎప్పటికప్పుడు శు భ్రపరిస్తే కొంతవరకు వర్తకులకు స్థానికులకు ఉపశమనం కలిగేది. ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు కలిసి ఆగిపోయిన పనులను పూర్తి చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.



**దోమలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు**
**- ఇస్త్రీ షాపు యజమాని, బస్వరాజు యాదగిరి**

చేర్యాల–జనగాం జాతీయ రహదారి పనులు మొదలుపెట్టినప్పటి నుండి పాత డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా తొలగించి కొత్త డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత కొద్ది నెలలుగా మురికి నీరు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం ఇప్ప టికైనా అధికారులు మేల్కొని త్వరితగతంగా పనులు పూర్తి చేయాలి.

## వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఉపయోగం

**- చారకొండ తాసిల్దార్ సునీత**

**చారకొండ, మే 5 (జనంసాక్షి)**



విద్యార్థుల్లో వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాని తహసీల్దార్ సునీత అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం భగవాన్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ అద్దంకి సునీత, ఎంపీడీవో ఇసాక్ హుసేన్, ఎస్ఐ శంషుద్దీన్ హాజరై వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా తహసీల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్ హుసేన్, ఎస్సై షంషుద్దీన్ మాట్లాడారు కాలాన్ని వృథా చేసుకోకుండా వేసవి శిక్షణ శిభిరాలను విద్యార్థులు సద్వినయోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమలో ఏపీవో లక్ష్మయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**నారాయణపేట మే 5(జనం సాక్షి):**

నారాయణపేట పట్టణంలోని అశోక్ నగర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన గౌరవ అధ్యక్షుడు కుంటిమారి నర్సిములు తెలిపారు. ఆలయం వద్ద నిర్వహించిన సమావేశంలో నూతన ఆలయ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. నూతన అధ్యక్షులుగా మహేందర్, ఉపాధ్యక్షులు గొల్ల చలపతి, బత్తుల నర్సింహ, జూలు వెంకటేష్, ఈరముష్టి భీమేష్, సత్య నారాయణ, కోశాధికారిగా సిద్ధన్ లక్ష్మణ్, కార్యదర్శి గా ఆవుటి వీరేష్, ప్రచార కార్యదర్శి అవుటి రాజ శేఖర్, సలహాదారులుగా మదన్, చెన్నారెడ్డి, దాసరి రాములు, శ్రీమన్నారాయణ, ఎల్లప్ప, వెంకటేష్ లను ఎన్నుకున్నామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని నూత అధ్యక్షుడు మహేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో కాలని పెద్దలు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయాలి

**మల్దకల్ మే 5(జనంసాక్షి) :** మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించబడే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేసే ఉచిత ఏకరూప దుస్తుల తయారీ విధానంను సోమవారం మండల విద్యాధి కారి జి సురేష్,మహిళా సమాఖ్య సీసీ జయన్న ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరమేశ్వరి,ఇంద్ర మహిళా సంఘాల సభ్యులు సునీత, సంధ్య శారదలు ఏకరూప దుస్తులను రూపొందిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఏకరూప దుస్తులను ప్రభుత్వ నియమాలకనుగుణంగా

సరియైన కొలతలతో,కుట్లు మంచిగా వేసి కుట్టాలని సూచించారు. సకాలంలో పూర్తి చేసి పాఠశాలలకు అందజేయాలని సూచించారు.

## కొల్చారం తాసిల్దారుగా శ్రీనివాస్ చారి

**కొల్చారం, మే 5 (జనం సాక్షి):**
కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తెచ్చినట్లయితే న్యాయబద్ధంగా

చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలు మధ్య దళారులను ఆశ్రయించ వద్దని సూచించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన తాసిల్దార్ మహమ్మద్ గఫర్ మియా కలెక్టరేట్కు బదిలీ కాగా, కలెక్టరేట్ నుంచి శ్రీనివాస్ చారి కొల్చారంకు బదిలీపై వచ్చారు.

## నేటి నుంచి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**శివ్వంపేట మే 5 జనంసాక్షి:** శివంపేట మండలం దొంతి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్స వాలు ప్రతి సంవత్సరం మే మాసంలో నిర్వహించడం

ఆనవాయితీగా వస్తుంది. బ్రహ్మోత్సవాలు క్రింది విధంగా జరగనున్నాయి. 1) ఈనెల 6 మంగళవారం ఉదయం విశ్వక్షేణపూజ, పుణ్యాహవాచనం, కంకణ దారణ, 2) ఈనెల 7 బుధవారం ఉదయం హెూమం, బలిహారం, ధ్వజారోహణం ఊరే గింపు, స్వామివారి తిరుకళ్యాణం, సాయం త్రం హెూమం, భేరీపూజ, దేవతా ఆహ్వానం, 3) ఈనెల 8న గురువారం ఏకాదశి ఉదయం హెూమం, బలిహారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత అలంకార పల్లకీసేవ, హెూమం, బలిహారం, 4) ఈ నెల 9 శు క్రవారం ద్వాదశి ఉదయం హెూమం, బలిహారం సాయంత్రం శ్రీ వామనావతార పల్లకీసేవ, హెూమం, బలిహారం, 5) ఈనెల 10 శనివారం త్రయోదశి ఉదయం హెూమం, బలిహారం సాయంత్రం శ్రీ రామావతార పల్లకీ సేవ హెూమం, బలిహారం, 6) ఈనెల 11 ఆదివారం చతుర్దశి ఉదయం హెూమం, బలిహారం సాయంత్రం శ్రీ నృసింహావతార పల్లకీసేవ, హెూమం బలిహారం, 7) ఈనెల 12 సోమవారం పౌర్ణమి ఉదయం హెూమం, బలిహారం మధ్యాహ్నం స్వామివారి గరుడసేవ ఊరేగింపు, గరుడబలి సాయంత్రం హెూమం, బలిహారం రాత్రి లక్కరథం, 8) ఈనెల 13 మంగళవారం పాడ్యమి ఉదయం హెూమం బలిహారం సాయంత్రం స్వామివారి పొన్నసేవ హెూమం, బలిహారం, 9) ఈనెల 14 బుధవారం విదియ ఉదయం హెూమం, బలిహారం సాయంత్రం మోహినిఅవతార పల్లకీసేవ, హెూమం, బలిహారం 10) ఈనెల 15 గురువారం తదియ ఉదయం తెల్లవారుజామున పుణ్యాః వచనం, స్వామివారి మహారథోత్సవం (జాతర) ఊరేగింపు సాయంత్రం హెూమం, బలిహారం. 11) ఈనెల 16న శుక్రవారం చవితి ఉదయం పూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజ అవరోహణం కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించ నున్నట్లు ఆలయ పూజారి గోపాలకృష్ణశర్మ తెలిపారు. కాబట్టి దేవదేవుడి బ్రహ్మోత్సవాల కు దొంతి గ్రామంతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేవుడి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.